**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10.01.2019.**

# <u>వివిధ తరహా నేరాలకు పాల్పడిన నాలుగు కేసులలో నిందితులనకు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెంలు.503/2017 సెక్షన్ 457, 380 ఐ.పి.సి, 184/2018 సెక్షన్ 457, 380 ఐ.పి.సి మరియు 594,595/2018 సెక్షన్ 379 ఐపిసి నాలుగు** కేసులలో నిందితుడైన విజయవాడ, వై.ఎస్.ఆర్ కాలనీకి చెందిన నిమ్మల కళ్యాణ్ అలియాస్ పవన్(22)పై ది.10.01.2019న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు నాలుగు కేసులలో మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

**503/2017 సెక్షన్ 457, 380 ఐ.పి.సి** కేసుకు సంబంధించి విజయవాడ, న్యూరాజీవ్ నరగర్‌కు చెందిన బాడిత పట్టాబి అను అతను ప్రకాష్ నగర్ సెంటర్‌లో సెల్‌ఫోన్ షాపును నడుపుతుండగా ది.11.12.2017వ తేది మధ్యహ్నం 2 గంటలకు షాపుకు తాళాం వేసి ఇంటికి బోజనానికి వెళ్ళి తిరిగి సాయంత్రం 3 గంటలకు వచ్చి చూడగా పై నిందితుడు షాపుకు వెనుక వైపున ఉన్నటువంటి డోరును కిటికీలోంచి గడతీసి షాపు కౌంటర్‌లో ఉన్నటువంటి నగదును దొంగిలించడం జరిగింది.

**184/2018 సెక్షన్ 457, 380 ఐ.పి.సి** కేసుకు సంబంధించి విజయవాడ, మహంతీపురంకు చెందిన గడ్డం శ్రీనివాస్ అను అతను పాయకాపురంలో గ్రూపు హౌస్ నిర్మించుచుండగా, నిర్మించుచున్న ఇంటిలో స్టోరు రూములో కరెంటుకు సంబందిచిన సామానులు ఉంచగా ది.25.03.2018న రాత్రి సమయంలో పై నిందితుడు స్టోరు రూముకు ఉన్న డోరును విరగకొట్టి రూములో ఉన్నటువంటి కరెంటు సామానులు దొంగిలించడం జరిగింది.

**594/2018 సెక్షన్ 379 ఐ.పి.సి** కేసుకు సంబంధించి కృష్ణాజిల్లా, ఆగిరిపల్లి మండలంకు చెందిన పామర్తి నరశింహారావు అను అతను అయ్యప్ప స్వామి మాల వేసుకుని ది.29.11.2018న విజయవాడ, నున్న గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి గుడిలో పామర్తి నరశింహారవు మరియు తన స్నేహితులు అయిన రామకృష్ణారావు, వెంకటరావులతో నిద్ర చేయుచుండగా రాత్రి సమయంలో పై నిందితుడు వారి సెల్‌ఫోన్‌లను దొంగిలించడం జరిగింది.

**595/2018 సెక్షన్ 379 ఐ.పి.సి** కేసుకు సంబంధించి విజయవాడ, వాంబే కాలనీకి చెందిన దేరపల్లి కిరణ్ అను అతను ఆటో నడుతుండగా ది.29.11.2018న తనకు ఉన్నటువంటి ఆటోను రాత్రి 8.30 గంటలకు తన ఇంటి ముందు రోడ్డు మీద పార్క్‌చేసి మరుసటి రోజు ఉదయం తన ఆటోను చూచుకొనగా ఆటోకు ఉన్నటువంటి బ్యాటరీని పై నిందితుడు దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనం కేసులపై భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, వై.ఎస్.ఆర్ కాలనీకి చెందిన నిమ్మల కళ్యాణ్ అలియాస్ పవన్(22)ను నున్న ఎస్.ఐ శ్రీ జి.శ్రీనివాస్ గారు ది.02.12.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, వై.ఎస్.ఆర్ కాలనీకి చెందిన నిమ్మల కళ్యాణ్ అలియాస్ పవన్(22)పై న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు ది.10.01.19న నిందితునకు నాలుగు కేసులలో నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---